నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**ముంబైదే రంజీ ట్రోఫీ**

దేశవాళీ క్రికెట్‌లో అత్యున్నత ట్రోఫీగా పేరు గాంచిన రంజీ ట్రోఫీలో ముంబై జట్టు విజేతగా నిలిచింది. మార్చి 14న ముగిసిన ఐదు రోజుల పోరులో ముంబై 169 పరుగుల తేడాతో విదర్భ జట్టుపై విజయం సాధించింది. దీంతో ముంబై జట్టు రికార్డు స్థాయిలో 42వ సారి రంజీ ట్రోఫీని గెలుచుకుంది. 90 ఏండ్లలో 48 సార్లు ముంబై ఫైనల్‌కు చేరింది. ఈ జట్టుకు ముంబై క్రికెట్ అసోసియేషన్ రూ.5 కోట్ల ప్రైజ్‌మనీని అందించింది.

nipuna
Every Wednesday Free Supplement
24 ఏప్రిల్ 2024
పేజీలు 8

# రాజ్యాంగబద్ధ సంస్థ.. కేంద్ర, రాష్ట్రాల అనుబంధ వ్యవస్థ

## ఆర్థిక సంఘం

- భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 280 ప్రకారం రాష్ట్రపతి ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఆర్థిక సంఘాన్ని నియమిస్తాడు.
- మొత్తం సభ్యుల సంఖ్య ఐదుగురు. చైర్మన్‌తో పాటు నలుగురు సభ్యులు (1+4) ఉంటారు.
- ఆర్థిక సంఘం రాజ్యాంగబద్ధమైన సంస్థ. దీన్ని 1951, నవంబర్ 22న న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు.
- కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరులను (పన్నులు, గ్రాంట్లు, ఇతర వనరులు) పంపిణీ చేసే బాధ్యత (Vertical Distribution), రాష్ట్రాల మధ్య వనరులను పంపిణీ (Horizontal Distribution) చేసే బాధ్యత ఆర్థిక సంఘానిదే.

## 14వ ఆర్థిక సంఘం (2015-20)

- 2013, జనవరి 2న 14వ ఆర్థిక సంఘం చైర్మన్‌గా వై వేణుగోపాల్ రెడ్డి నియమితులయ్యారు.
- సభ్యులు: సుష్మానాథ్, ఎం గోవిందరావు, అభిజత్ సేన్, సుదిప్తో ముండే
- 14వ ఆర్థిక సంఘం కేంద్ర ప్రభుత్వ వాటాను 58 శాతం, రాష్ట్రాల వాటాను 42 శాతంగా నిర్ణయించారు.
- రాష్ట్రాల మధ్య పంపిణీని (Horizontal Distribution) 5 అంశాల ఆధారంగా లెక్కించారు.

| అంశం | భారం |
|---|---|
| 1) జనాభా | 17.5 శాతం |
| 2) జనాభా (1971-2011లమధ్య) పెరుగుదల | 10 శాతం |
| 3) భౌగోళికవిస్తీర్ణం | 15 శాతం |
| 4) అడవుల విస్తీర్ణం | 7.5 శాతం |
| 5) ఆర్థిక అంశాలు | 50 శాతం |

- జనాభా పరంగా, భౌగోళిక విస్తీర్ణం ఎక్కువగా ఉండి ఆర్థిక అంశాల్లో బహీనంగా ఉన్న రాష్ట్రాలకు అధిక నిధులు లభిస్తాయి. అంటే వెనుకబడిన పెద్ద రాష్ట్రాలకు అధిక ప్రయోజనం కలుగుతుంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలకు నిధుల కేటాయింపులు తగ్గుతాయి.

### ఎక్కువ వాటా లభించిన రాష్ట్రాలు

1) ఉత్తరప్రదేశ్- 17.959 శాతం
2) బీహార్- 9.665 శాతం
3) మధ్యప్రదేశ్- 7.548 శాతం

### తక్కువ వాటా లభించిన రాష్ట్రాలు

29) సిక్కిం- 0.367 శాతం
28) గోవా- 0.378 శాతం

- తెలంగాణకు 2.4 శాతం వాటా లభించగా, 15వ స్థానంలో ఉంది.

## 15వ ఆర్థిక సంఘం (2021-26)

- 15వ ఆర్థిక సంఘాన్ని 2017లో నియమించినప్పుడు, దీని సిఫారసులు 2020-25 వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. కానీ పాలనాపరమైన అంశాల వల్ల ఆర్థిక సంఘం పూర్తిస్థాయి నివేదికను సమర్పించలేదు. 2020-21 ఆర్థిక సంవత్సరానికి అమల్లో ఉండే విధంగా ఒక సంవత్సరం




కాలపరిమితి గల సిఫారసులు అందించింది.

- అధ్యక్షుడు ఎన్‌కే సింగ్. సభ్యులు- అజయ్ నారాయణ్ ఝా, అనూప్ సింగ్, అశోక్ లాహిరి, రమేష్ చంద్
- 2021, ఫిబ్రవరి 1న 2021-26కు 5 సంత్సరాల కాలపరిమితి కలిగిన నివేదికను రాష్ట్రపతి ద్వారా పార్లమెంటుకు సమర్పించాలి.
- పన్ను రాబడుల్లో కేంద్రం వాటా-59 శాతం
- పన్ను రాబడుల్లో రాష్ట్రాల వాటా-41 శాతం
- 14వ ఆర్థిక సంఘం రాష్ట్రాల వాటాను 42 శాతంగా, 15వ ఆర్థిక సంఘం రాష్ట్రాల వాటాను 41 శాతంగా నిర్ణయించారు.
- దీనికి కారణం జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ వల్ల 1 శాతం తగ్గించడం.
- 15వ ఆర్థిక సంఘం కింది అంశాలను ఆధారం చేసుకొని వాటాలను లెక్కించింది.

| అంశం | భారం |
|---|---|
| 1) జనాభా | 15 శాతం |
| 2) భౌగోళిక ప్రాంతం | 15 శాతం |
| 3) అడవులు, జీవావరణం | 10 శాతం |
| 4) ఆదాయ వ్యత్యాసం | 45 శాతం |
| 5) జనాభా పనితీరు | 12.5 శాతం |
| 6) పన్ను లక్ష్యాల చేరిక | 2.5 శాతం |
| | 100 శాతం |

### ఎక్కువ వాటా లభించిన రాష్ట్రాలు

1) ఉత్తరప్రదేశ్- 17.93 శాతం
2) బీహార్- 10.05 శాతం
3) మధ్యప్రదేశ్- 7.85 శాతం

### తక్కువ వాటాల లభించిన రాష్ట్రాలు

28) గోవా- 0.386 శాతం
29) సిక్కిం- 0.388 శాతం

- తెలంగాణకు 2.1 శాతం వాటా లభించింది. 15వ స్థానంలో ఉంది.
- 15వ ఆర్థిక సంఘం తీసుకున్న కొలమానాల కారణంగా దేశం మొత్తంమీద పన్నుల వాటాలో 8 రాష్ట్రాల వెయిటేజీ తగ్గగా, 20 రాష్ట్రాలకు వెయిటేజీ పెరిగింది.
- వెయిటేజీ తగ్గిన 8 రాష్ట్రాల్లో 4 దక్షిణాది రాష్ట్రాలు (కర్ణాటక, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) ఉన్నాయి. మిగిలిన 4 రాష్ట్రాల్లో 3 ఉత్తరాది రాష్ట్రాలు (ఒడిశా, ఉత్తరప్రదేశ్, హర్యానా), ఒకటి ఈశాన్య రాష్ట్రం (అసోం) ఉన్నాయి.

## 16వ ఆర్థిక సంఘం

- 16వ ఆర్థిక సంఘం చైర్మన్‌గా అరవింద్ పనగారియా నియమితులయ్యారు.
- కేంద్ర ఆర్థిక శాఖలో సంయుక్త కార్యదర్శిగా ఉన్న రిత్విక్ రంజనం పాండే కార్యదర్శిగా నియమితులయ్యారు.
- సభ్యులు: అజయ్ నారాయణ ఝా, అనీ జార్జ్ మాథ్యూ, సౌమ్యాకాంతి ఘోష్, నిరంజన్ రాజాధ్యక్ష
- ఈ ఆర్థిక సంఘం సిఫారసుల అమల్లో ఉండే కాలం 2026, ఏప్రిల్ 1 నుంచి 2031 వరకు. అందువల్ల 2025, అక్టోబర్ 31 నాటికి రాష్ట్రపతికి తమ నివేదికను సమర్పించాలని గడువు విధించింది.

### ఆర్థిక సంఘం - చైర్మన్‌లు

| ఆర్థిక సంఘం | చైర్మన్ | ఏర్పాటు | నివేదిక సమర్పించిన సంవత్సరం |
|---|---|---|---|
| 1 | కేసీ నియోగి | 1951 | 1952 |
| 2 | కే సంతానం | 1956 | 1957 |
| 3 | ఎస్‌కే చందా | 1960 | 1961 |
| 4 | పీవీ రాజమన్నార్ | 1964 | 1965 |
| 5 | మహావీర్ త్యాగి | 1968 | 1969 |
| 6 | కే బ్రహ్మానంద రెడ్డి | 1972 | 1973 |
| 7 | జేఎం షెలాట్ | 1977 | 1978 |
| 8 | వైబీ చవాన్ | 1982 | 1984 |
| 9 | ఎన్‌కేపీ సాల్వే | 1987 | 1989 |
| 10 | కేసీ పంత్ | 1992 | 1994 |
| 11 | ఏఎం ఖుస్రో | 1998 | 2000 |
| 12 | సీ రంగరాజన్ | 2002 | 2004 |
| 13 | విజయ్ కేల్కర్ | 2007 | 2009 |
| 14 | వైవీ రెడ్డి | 2013 | 2014 |
| 15 | ఎన్‌కే సింగ్ | 2017 | 2020 |

## మాదిరి ప్రశ్నలు

**1. కింది వాటిని జతపర్చండి.**

ఎ. అమర్త్యసేన్ — 1. 14వ విత్త సంఘం
బి. రాజ్‌క్రిష్ణ — 2. నోబెల్ బహుమతి
సి. వైవీ రెడ్డి — 3. నీతి ఆయోగ్
డి. రాజీవ్ కుమార్ — 4. హిందూ వృద్ధిరేటు

1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-3, బి-1, సి-4, డి-2
3) ఎ-2, బి-4, సి-1, డి-3
4) ఎ-3, బి-2, సి-1, డి-4

**2. ఆర్థిక లేదా విత్తరంగానికి సంబంధించిన వివరాల్లో సరైనవి?**

ఎ. 14వ విత్త సంఘం సిఫారసులు 2015-20 వరకు వర్తిస్తాయి
బి. 14వ విత్త సంఘం చైర్మన్‌గా వైవీ రెడ్డి పని చేశారు
సి. కేంద్ర ప్రభుత్వ పన్నుల వసూళ్లలో 45 శాతం వాటాను రాష్ట్రాలకు ఇవ్వాలని 14వ ఆర్థిక సంఘం సిఫారసు చేసింది

1) ఎ, సి 2) ఎ, బి
3) బి, సి 4) ఎ, బి, సి

**3. రాష్ట్రాలకు పన్నుల వాటాలను నిర్ధారించడంలో 14వ ఆర్థిక సంఘం కింది వాటిలో దేన్ని పరిగణనలోకి తీసుకోలేదు?**

1) రాష్ట్ర జనాభా మార్పులు
2) రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం
3) రాష్ట్రంలో విద్యాస్థాయి
4) రాష్ట్రంలో ఆదాయ అసమానతలు

**4. 15వ ఆర్థిక సంఘం చైర్మన్ ఎవరు?**

1) వైవీ రెడ్డి 2) రఘురాం రాజన్
3) అరుణ్ జైట్లీ 4) ఎన్‌కే సింగ్

**5. కింది వాటిలో 14వ ఆర్థిక సంఘం సిఫారసు కాదు?**

1) పన్ను వ్యవస్థ క్రమబద్ధీకరణ, వస్తుసేవల పన్ను అమలు
2) 2016-17 నుంచి 2019-20 వరకు ద్రవ్య లోటును జీడీపీలో 3 శాతం మాత్రమే ఉండేటట్లు పరిమితం చేయడం
3) అన్ని రాష్ట్రాల ద్రవ్యలోటు జీడీపీలో 3 శాతం మాత్రమే ఉండేటట్లు పరిమితం చేయడం
4) 2015 నుంచి అమల్లోకి వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలను జాతీయ పొదుపు పథకం (ఎన్‌ఎస్‌ఎస్) నుంచి మినహాయించడం

**6. 14వ ఆర్థిక సంఘ సిఫారసుల ప్రకారం కేంద్రం నుంచి రాష్ట్రాలకు పన్ను సంక్రమణను లెక్కగట్టడానికి ఉపయోగించే కింది పరిమాణాల్లో (కొలబద్దల్లో) దేనికి అతి ఎక్కువ ప్రాధాన్యం ఉంది?**

1) జనాభా 2) విస్తీర్ణం
3) ఆదాయ వ్యత్యాసం
4) జనాభాలో మార్పు

**7. తమ సిఫారసులు చేయడానికి 14వ ఆర్థిక సంఘం ఏ సంవత్సరాన్ని వనరుల గణనకు ఆధారంగా స్వీకరించింది?**

1) 2012-13
2) 2014-15
3) 2015-16
4) ఏ ఆధార సంవత్సరం లేదు

**8. కింది వాటిలో ఏ అంశాన్ని 14వ ఆర్థిక సంఘం వనరుల లంబ సంక్రమణ లెక్కింపులో పరిగణించలేదు?**

1) రాజ్యాంగ అంశాల స్ఫూర్తిని
2) ఆర్థిక వెసులుబాటు (కోశ క్షేత్ర పరిధి)పై కేంద్ర, రాష్ట్రాల అభిప్రాయాలను
3) వివిధ రాష్ట్రాల ప్రజల అభిమతాలు, ఆపేక్షల్లో భిన్న స్థాయిలను
4) ఆరోగ్యవంతమైన సమాఖ్య కోశ సంబంధాల దృష్ట్యా, వ్యయ బాధ్యత, విధి నిర్వహణ బాధ్యతల్లో కేంద్ర, రాష్ట్రాల పాత్రపై స్పష్టత ఆవశ్యకతను

**9. ఆర్థిక సంఘం, చైర్మన్‌లను జతపర్చండి.**

ఎ. 5వ — 1. జేఎం షెలాట్
బి. 1వ — 2. కేసీ నియోగి
సి. 7వ — 3. పీవీ రాజమన్నార్
డి. 4వ — 4. మహావీర్ త్యాగి

1) ఎ-3, బి-4, సి-1, డి-2
2) ఎ-4, బి-1, సి-2, డి-3
3) ఎ-4, బి-2, సి-1, డి-3
4) ఎ-1, బి-4, సి-3, డి-2

**10. 16వ ఆర్థిక సంఘం చైర్మన్ ఎవరు?**

1) అరవింద్ పనగారియా
2) అజయ్ నారాయణ్ ఝా
3) అనీ జార్జ్ మాథ్యూ
4) నిరంజన్ రాజాధ్యక్ష

**11. 14వ ఆర్థిక సంఘం చేసిన సిఫారసు ప్రకారం కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటా ఎంత?**

1) 42 శాతం 2) 36 శాతం
3) 32.5 శాతం 4) 29.5 శాతం

**12. 13వ ఆర్థిక సంఘం అధ్యక్షులు?**

1) సీ రంగరాజన్ 2) ఏఎం ఖుస్రో
3) కేల్కర్ 4) అహ్లువాలియా

**13. భారతదేశంలో ఆర్థిక సంఘాన్ని ఎవరు ఏర్పాటు చేస్తారు?**

1) రాష్ట్రపతి
2) కేంద్ర ఆర్థిక మంత్రి
3) పార్లమెంట్
4) భారతీయ రిజర్వ్ బ్యాంక్

**14. ఇప్పటి వరకు ఎన్ని ఆర్థిక సంఘాలను ఏర్పాటు చేశారు?**

1) 13 2) 14
3) 15 4) 16

**15. కింది వాటిలో సరైన ప్రకటన కానిది ఏది?**

1) మొదటి ఆర్థిక సంఘాన్ని 1951లో ఏర్పాటు చేశారు
2) మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ సంతానం
3) 12వ ఆర్థిక సంఘం చైర్మన్ సీ రంగరాజన్
4) 2, 3

**16. ఆర్థిక సంఘం ఏర్పాటు గురించి చర్చించే రాజ్యాంగ అధికరణం?**

1) 280 2) 275
3) 148 4) 176

**17. రాష్ట్రాలకు పన్ను పంపిణీలో అత్యధిక ప్రాధాన్యం పొందిన కారకం?**

1) రాష్ట్ర జనాభా
2) రాష్ట్రంలో ఆదాయ అసమాతన
3) రాష్ట్ర విస్తీర్ణం
4) రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం

### సమాధానాలు

1-3, 2-2, 3-3, 4-4, 5-1, 6-3, 7-2, 8-3, 9-3, 10-1, 11-1, 12-3, 13-1, 14-4, 15-2, 16-1, 17-2.

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

